ఘనంగా ఓటరు దినోత్సవం

కలెక్టరేట్/కరీంనగర్ రూరల్/ కమాన్‌చౌరస్తా/ హుజూరాబాద్ టౌన్/తిమ్మాపూర్/ వీణవంక/ చొప్పదండి/ గంగాధర/ సైదాపూర్/ శంకరపట్నం/ మానకొండూర్ రూరల్, జనవరి 25 : ప్రజాస్వామ్యంలో సామాన్యుడి ఆయుధం ఓటు మాత్రమేనని, ఎన్నికల సందర్భంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమకు లభించిన ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్ పిలుపునిచ్చారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని, శనివారం నగరంలోని అంబేద్కర్ స్టేడియం వద్ద భారీ ర్యాలీని అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఇతర అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అలాగే, జిల్లావ్యాప్తంగా విద్యాలయాల్లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. చొప్పదండిలో పుర వీధుల గుండా నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. మానకొండూర్ జడ్పీ ఉన్నత పాఠశాల (బాలికలు)లో 8వ తరగతి విద్యార్థులు తయారు చేసిన తరగతి రాజ్యాంగాన్ని తహసీల్దార్ రాజేశ్వరి ఆవిష్కరించారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE VIKARABAD DISTRICT : AT VIKARABAD

OS.No. 239 OF 2020

Between:
Kamli Bai ... Plaintiff
And
Surya & other ... Defendants

NOTICE

To
3. Nune Rajamouli S/o Buchanna, Aged About 85 years, Occ: Rtd., Govt., employee, R/o. H.No. 2-10-368, Jyothi Nagar Karimnagar - 505001
... Defendant No.3

Please take notice that the plaintiff herein has filed the suit for Partition & Separate Possession before the Hon'ble Prl., Junior Civil Judge, Vikarabad and the Hon'ble Court was pleased to post the above matter for appearance of the defendant No.3 on 03.02.2025 and the defendant No.3 hereby called upon to appear before the Hon'ble Court by person or through counsel by 10.30 AM otherwise the matter will be heard exparte. This is for your information.

//BY ORDER OF THE COURT//
Sd/- **Mohd Rafi, Mohd Hasham**
Advocates, H.No. 4-1-512/2, Near Cinemax Theater, MIG Phase 1 Colony, Vikarabad- 501101, Cell: 9394531766

పథకాల ప్రారంభానికి ఏర్పాట్లు

కలెక్టరేట్, జనవరి 25 : నేటి నుంచి ప్రభుత్వం చేపడుతున్న నాలుగు కొత్త పథకాల ప్రారంభానికి జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పథకాల ప్రారంభ ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి జిల్లాలో ఏర్పాట్ల గురించి వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్‌దేశాయ్, లక్ష్మీకిరణ్, మండల ప్రత్యేకాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కిట్స్ అధ్యాపకుడికి డాక్టరేట్

హుజూరాబాద్ రూరల్, జనవరి 25: సింగాపూర్ కిట్స్ కళాశాలలో మెకానికల్ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వంశీకృష్ణకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కిట్స్ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ శనివారం తెలిపారు. వంశీకృష్ణ 'ఆప్టిమైజేషన్ ఆఫ్ ప్రాసెస్ పెరామీటర్స్ ఫర్ 3డీ ప్రింటింగ్ ఆఫ్ బయోచార్ ఇంటర్ లేడి బయో కాంపోజిట్ యూజింగ్ ఎఫ్ డీ ఎం ప్రాసెస్' అంశంపై పరిశోధన చేశారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరయ్య, కళాశాల సెక్రటరీ వీ సతీశ్ కుమార్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సతీశ్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లయ్య, అధ్యాపకులు వంశీకృష్ణను అభినందించారు.

టీ షర్టులు అందజేత

గంగాధర, జనవరి 25: చొప్పదండి మండలం ఆర్నకొండలో నిర్వహిస్తున్న 10బ్లాస్ట్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న గంగాధర జట్టుకు మండలంలోని సర్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎండీ జాకీర్ టీషర్టులు పంపించారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ మడ్డపెల్లి గంగాధర్ క్రీడాకారులకు టీషర్టులను అందజేశారు. జాకీర్, గంగాధర్‌కు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

తిమ్మాపూర్, జనవరి 25: ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మండలానికి చెందిన 28మంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రాకేశ్, నాయకులు మోరపల్లి రమణారెడ్డి, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, రాజేందర్ రెడ్డి, పోలు రమేశ్ పాల్గొన్నారు.

డ్రైవర్లు భద్రత నిబంధనలు పాటించాలి

తెలంగాణచౌక్, జనవరి 25: డ్రైవర్లు భద్రత నిబంధనలను పాటించి, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానలకు చేర్చాలని జిల్లా రవాణా అధికారి శ్రీకాంత్‌చక్రవర్తి సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ డ్రైవర్లు శనివారం బస్టాండ్‌లోని డిపో-1 నుంచి తెలంగాణచౌక్ వరకు చేపట్టిన ర్యాలీని ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, ఆర్ఎం బీ రాజుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎంలు మల్లయ్య, విజయమాధురి, ఏడీఎం హిమబిందు, ఏటీఎం సురేశ్, స్టేషన్ మేనేజర్ అంజయ్య, సెక్యూరిటీ అధికారులు లక్ష్మీరాజం, లక్పతి పాల్గొన్నారు.

రుణాలు విడుదల చేయాలి

కమాన్‌చౌరస్తా, జనవరి 25 : బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు మంజూరైన రూ. 40 కోట్ల నుంచి విదేశీ విద్యానిధి పథకానికి నిధులు విడుదల చేయాలని భారతీయ బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరాంభట్ల దీపక్ బాబు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా సకాలంలో రుణాలు, విదేశీ విద్యానిధి పథకం రుణాలు మంజూరు చేయకపోవడంతో విదేశీల్లో ఉన్న విద్యార్థులు, పేద బ్రాహ్మణులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

అవినీతికి కేరాఫ్ సునీల్‌రావు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు

కార్పొరేషన్, జనవరి 25: నగరంలో అవినీతికి కేరాఫ్ మేయర్ సునీల్‌రావేనని, ఆయన రాజకీయ చరిత్ర పూర్తిగా ద్రోహంతో కూడుకున్నదని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ పేర్కొన్నారు. ఆది నుంచి నమ్మిన వ్యక్తులను వెన్నుపోటు పొడిచి తన స్వార్థం చూసేకునే వ్యక్తి సునీల్‌రావు అని విమర్శించారు. శనివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షుడితో పాటు కార్పొరేటర్లు రాజేందర్‌రావు, గందె మాధవి, దిండిగాల మహేశ్ మాట్లాడారు. సునీల్‌రావుకు అధికార దాహం తప్ప మరో ధ్యాస లేదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి దండుకోవడమే తెలుసన్నారు. 2020లో గంగుల కమలాకర్ కష్టపడి పని చేసి నగరపాలక సంస్థలో మెజార్టీ సీట్లు సంపాదించారని పేర్కొన్నారు. దొడ్డిదారిలో చేరి మేయర్ స్థానంలో కూర్చున్న వ్యక్తి సునీల్‌రావు అని విమర్శించారు. అప్పటి ఎంపీ వినోద్‌కుమార్ సునీల్‌రావును మేయర్‌ను చేస్తే, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఐదేళ్లు పూర్తిస్థాయిలో తోడ్పాటు అందించారన్నారు. ఇప్పుడు వాటిని మరిచి తాను అభివృద్ధి చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇన్ని అబద్ధాలు మాట్లాడిన వారి నాలుక కోసినా తప్పు లేదన్నారు. గతంలో కాంగ్రెస్‌లో ఉండి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన జగపతిరావుకు మద్దతు ఇచ్చిన చరిత్ర సునీల్‌రావుదన్నారు. నగరంలో ఎన్ని అవినీతి కార్యక్రమాలు చేశారో.. ఎక్కడెక్కడ కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు తీసుకున్నారో అన్ని వివరాలు తమ వద్ద ఉన్నాయన్నారు. సునీల్‌రావు అవినీతి బండారాన్ని ఒక్కొక్కటిగా బయటపెడుతామని హెచ్చరించారు. బీజేపీలో చేరి గంగులను తిడితేనే లీడర్‌ను అవుతాననుకుంటే పొరపాటే అవుతుందన్నారు. నాలుగుసార్లు నగర ప్రజలు గంగుల కమలాకర్‌ను గుండెల్లో పెట్టుకొని గెలిపించుకున్నారని పేర్కొన్నారు. నగర పాలక సంస్థలో జరిగిన అవినీతిలో సునీల్‌రావుకు తప్ప మరెవరికీ కూడ భాగస్వామ్యం లేదన్నారు. ఎలాంటి మచ్చలేని గంగుల కమలాకర్‌ను విమర్శించినందుకు సునీల్‌రావు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. లేకపోతే ఆయన అవినీతి రోజూ బయటపెడుతామని హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, నందెల్లి రమ, సుధగోని మాధవి, ఐలేందర్, కచ్చు రవి, బోనాల శ్రీకాంత్, జంగిలి సాగర్, ఎడ్ల సరిత, నాయకులు కొల సంపత్, ఎడ్ల అశోక్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

- ఆయన అవినీతి బండారాన్ని బయటపెడుతాం
- గంగులను విమర్శిస్తే ఊరుకునేది లేదు
- బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు

మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం

చొప్పదండి, జనవరి 25: మున్సిపల్ మొదటి పాలకవర్గం ఐదు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో శనివారం పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఘనంగా సన్మానించారు. పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కమిషనర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సారార్‌లో రోబోటిక్స్‌పై వర్క్‌షాప్

కమాన్‌చౌరస్తా, జనవరి 25 : జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోహం అకాడమీ సౌజన్యంతో రోబోటిక్స్‌పై శనివారం ఒక్క రోజు వర్క్ షాప్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా నేర్చుకోవాల్సిన అంశాలు, సమాజ అవసరాలను తీర్చే సాంకేతికత ఆవశ్యకత, యువత బాధ్యతల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి పి. నితిన్ పాఠక్, కళాశాల స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, సోహం అకాడమీ రిసోర్స్ పర్సన్ జిల్లా సంతోష్, భౌతిక శాస్త్ర అధ్యాపకులు, 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మోటర్లు బాగు చేయించి.. నీటి కొరత తీర్చి

తిమ్మాపూర్, జనవరి 25: మండలంలోని మొగిలిపాలెం గ్రామంలో 4, 8వ వార్డుల్లో బోర్లు కాలిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రావుల రమేశ్ వెంటనే స్పందించారు. బోర్ మోటర్లను బాగు చేయించి నీటి కొరత తీర్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రావుల రమేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పెట్టం రమేశ్, వరుకోలు సమ్మయ్య, వెంకట్ రెడ్డి, సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్రెపిల్లల మృతి

రామడుగు, జనవరి 25 : వెంకట్రావుపల్లిలో తొంటి శ్రీనివాస్ అనే గొర్లకాపరికి చెందిన సుమారు పది గొర్రెపిల్లలు కుక్కల దాడిలో మృతిచెందాయి. శ్రీనివాస్ తన ఇంటి సమీపంలోని దొడ్డిలో సుమారు 20 గొర్రె పిల్లలను వేసి ఉంచగా, శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘటన జరిగింది. మృతిచెందిన గొర్రెపిల్లల విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. కాగా, నెల రోజులుగా గొర్రెల మందలపై కుక్కల దాడులు జరుగుతూనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు మ్యాకల అంజయ్య పేర్కొన్నారు. ప్రభుత్వం కుక్కల బారీ నుంచి గొర్రెల మందలను రక్షించాలని కోరారు.

హుజూరాబాద్ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది



పాలకవర్గ సభ్యులతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజూరాబాద్ టౌన్, జనవరి 25: మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్ అధ్యక్షతన హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలో జరిగిన అభివృద్ధి హుజూరాబాద్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన పాలవర్గసభ్యుల పదవీవిరమణ సన్మాన సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాలకవర్గ సభ్యులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల్లో ఈ పాలకవర్గం చేసిన అభివృద్ధి చూస్తుంటే సంతృప్తిగా ఉందని, ప్రజలకు ఎంతో సేవచేశారని కొనియాడారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్లను మళ్లీ గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మలా శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వీణవంక/ఇల్లందకుంట, జనవరి25: వీణవంక మండల కేంద్రంలో 57 మందికి, ఇల్లందకుంట మండల కేంద్రంలో 29 మంది లబ్ధిదారులకు శనివారం కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పంపిణీ చేశారు. ఆయన వెంట అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

'ఫెరియా ఫీస్టా' పోస్టర్ ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, జనవరి 25 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 28న నిర్వహించనున్న ఎగ్జిబిషన్(ఫెరియా ఫీస్టా) పోస్టర్‌ను శనివారం కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు. ఈ ఎగ్జిబిషన్‌లో భాగంగా, కళాశాల వివిధ విభాగాలు తమ తమ ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తారని, ఫుడ్ మేళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డీ వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవలం బాలికలు, మహిళలకు మాత్రమే ప్రవేశం ఉంటుందని వివరించారు.

వరి ఎండుతున్నది.. నీళ్లియ్యరా!

కాలువ వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

తిమ్మాపూర్, జనవరి 25: 'కాలువలో నీళ్లు వస్తాయని ఆశించి వరి నాట్లు వేశాం.. ఇప్పుడు నీళ్లు రాక ఎండిపోతున్నాయి. నీళ్లు ఇస్తారా ఇవ్వరా?' అంటూ రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ మండలం మక్తపల్లి గ్రామానికి చెందిన రైతులు డీ ఫోర్ ఉపకాల్వ వద్ద శనివారం ఆందోళనకు దిగారు. ఓ రైతు కాలువలో మట్టి పోయడంతో నీళ్లు ఒకేవైపు వెళ్తున్నాయని, వారం రోజులుగా సాగు నీరు రాకపోవడంతో తాము వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించాలని కోరారు. మాజీ సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్, పెంట చంద్రయ్య, పెంట రాజయ్య, పెంట వేణుగోపాల్, పెంట శీను, పెంట సాగర్ సంపత్ రెడ్డి తదితరులు రైతులు ఉన్నారు.

చిట్‌ఫండ్ కేసులో ఒకరి రిమాండ్

శంకరపట్నం, జనవరి 25 : చిట్‌ఫండ్‌లో మోసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు కేశవపట్నం ఎస్ఐ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కేశవపట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన జన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి చిట్‌ఫండ్‌లో డబ్బులు పెట్టగా, హుజూరాబాద్ మండలం విద్యానగర్‌కు చెందిన వేముగంటి శ్రీనివాస్ రూ.4లక్షల 64వేలు మోసం చేశాడు. అతడిపై చిట్‌ఫండ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. శ్రీనివాస్‌ను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్టీసీ డిపో ఎదుట నిరసన

తెలంగాణచౌక్, జనవరి 25: నగరంలోని బస్టాండ్‌లోని డిపో-2 గేటు ఎదుట శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ, ఆర్టీసీ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి మానుకోవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

లారీ ఢీ కొని యువకుడి మృతి

తిమ్మాపూర్, జనవరి 25: కొత్తపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పర్లపల్లి గ్రామానికి చెందిన గట్టు సంపత్(24) పని నిమిత్తం రేణికుంట వైపు వెళ్తూ.. కొత్తపల్లి శివారులోని రామంచ క్రాసింగ్ వద్ద తన బైక్‌ను నిలిపి రాజీవ్ రహదారిపై నడుచుకుంటూ రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ అతివేగంగా ఢీ కొట్టడంతో ముందు టైర్లకింద పడిపోయి అక్కడికక్కడే తీవ్రంగా గాయపడి మరణించాడు. సంపత్ అన్న రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివేక్ తెలిపారు.

ముగ్గులు వేసిన మహిళలతో డెయిరీ ఎండీ పుల్లూరు ప్రభాకర్ రావు, ఏజీఎం సుధాకర్

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

హుజూరాబాద్, జనవరి 25: మండలంలోని పరకాల క్రాస్ రోడ్ వద్ద గల నాగార్జున డెయిరీలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి నాగార్జున డెయిరీ ఎండీ పుల్లూరు ప్రభాకర్ రావు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి గండి దేవేంద్ర, రెండో బహుమతి తాళ్లపల్లి అనిత, మూడో బహుమతి ఎం రాజేశ్వరి అందుకున్నారు. ఇక్కడ డెయిరీ డైరెక్టర్ పుల్లూరి గణేశ్ రావు, కృష్ణ ప్రసాద్, ఏజీఎం ఆకునూరి సుధాకర్, శ్రీనివాస్, సిబ్బంది పంచకోటి సంతోష్, బీ శ్రీనివాస్ ఉన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

తిమ్మాపూర్, జనవరి 25: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డీఐవో సాజిద శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ ఆవరణ, ఓపీ సేవలు, రికార్డులు పరిశీలించారు. పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాల శాతం పెంచాలని సిబ్బందికి సూచించారు. పలు అంశాలపై డాక్టర్ ప్రణవ్‌కు సూచనలు చేశారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

రాంనగర్, జనవరి 25: నగరంలోని అశోక్ నగర్‌లో శనివారం తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి సుమారు 13 లక్షల విలువజేసే సొత్తును అపహరించుకుపోయారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. అశోక్ నగర్‌కు చెందిన అంజని సహకార శాఖలో పనిచేసి, ఉద్యోగ విరమణ పొంది ఇంటివద్దే ఉంటున్నది. శనివారం ఉదయం ఇద్దరు కూతుర్లతో కలిసి వరంగల్‌కు వెళ్లి తిరిగి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో తిరిగివచ్చారు. ఇంటికి అంజనీ వేసిన తాళం కాక మరొక తాళం వేసి ఉండడంతో అనుమానం వచ్చి పక్కనే ఉంటున్న తల్లి దగ్గరికి వెళ్లి అడగగా, ఇంటికి తాళం వేసి లేకపోవడంతో మరిచిపోయి ఉంటారని వేరే తాళం వేశానని బదులిచ్చింది. వెంటనే అనుమానం వచ్చి లోనికి వెళ్లి చూడగా ఇంట్లో సామానంత చిందరవందరగా ఉండడంతో పాటు రెండు బీరువాల్లో భద్రపరిచిన సుమారు 35 తులాల బంగారం, 80 తులాల వెండి, మూడు లక్షల 75 వేల నగదు కనిపించలేదు. గుర్తు తెలియని దుండగులు చోరీ చేసినట్లు గ్రహించి పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాం: ఎమ్మెల్యే గంగుల

కాశోజీ నగర్ స్వాగతతోరణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కార్పొరేషన్, జనవరి 25 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.వందల కోట్ల నిధులు తీసుకువచ్చి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని పద్మనగర్‌లో నూతనంగా నిర్మించిన మున్నూరు కాపు భవనాన్ని ప్రారంభించారు. రూ.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. అనంతరం రేకుర్తి గుట్టపైకి రూ.6.80 కోట్లతో చేపట్టిన ఘాట్‌రోడ్డును ప్రారంభించారు. అలాగే రేకుర్తిలోని కాశోజీనగర్ స్వాగత తోరణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుల సంఘాల సంక్షేమానికి కృషి చేశామని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం తాము పని చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులు ఎక్కడా ఆగకుండా చూడాలని సూచించారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు సుదగోని మాధవీ కృష్ణగౌడ్, ఎదుర్ల రాజశేఖర్, బోనాల శ్రీకాంత్, సాగర్, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీభాష్యం విజయసారథి మార్గ్ ప్రారంభం

నగరంలోని పాతబజార్ కాపువాడ నుంచి యజ్ఞవరాహ స్వామి ఆలయం మీదుగా బొమ్మకల్ వైపు వెళ్లే రోడ్డుకు పద్మశ్రీ మహామహోపాధ్యాయ శ్రీభాష్యం విజయసారథి మార్గ్‌గా నామకరణం చేయగా, శిలాఫలకాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు. సర్వవైదిక సంస్థానం మేనేజింగ్ ట్రస్టీ శ్రీభాష్యం వరప్రసాద్, మాజీ ఎమ్మెల్యే వుచ్చిడి మోహన్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణీహరిశంకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టండి: కేంద్ర సహాయ మంత్రి బండి

విద్యానగర్, జనవరి 25: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎండగట్టాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని శుభమంగళ గార్డెన్స్‌లో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో నూతనంగా నియమించిన బీజేపీ మండలాధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, పీఆర్సీ పెంపు, 317 జీవో సవరణ, డీఏ బకాయిల చెల్లింపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, వాటిని తుంగలో తొక్కిన అంశాన్ని విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

'అవినీతిని కప్పిపుచ్చుకోడానికే బీజేపీలో చేరిక'

తెలంగాణచౌక్, జనవరి 25: మేయర్ సునీల్ రావు తన పాలనలో చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోడానికే బీజేపీలో చేరారని జడ్పీ మాజీ కోఆప్షన్ మెంబర్ జమీలొద్దీన్ ఆరోపించారు. మేయర్ సునీల్ రావు బీఆర్ఎస్‌ను వీడడంపై తెలంగాణ ఉద్యమకారులతో కలిసి శనివారం తెలంగాణ చౌక్‌లో సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్‌కు మేయర్ సునీల్‌రావు పీడ పార్టీకి పోయిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

స్మార్ట్‌సిటీ అక్రమాలపై విచారణ చేయాలని ఏసీబీకి వినతి

కార్పొరేషన్, జనవరి 25 : కరీంనగర్ నగరపాలక సంస్థలో స్మార్ట్‌సిటీలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో అక్రమాలు జరిగాయని, పూర్తిస్థాయిలో విచారణ చేయాలని బీఆర్ఎస్ కార్పొరేటర్ కమల్‌జిత్‌కౌర్ శనివారం ఏసీబీ డైరెక్టర్ జనరల్ విజయ్‌కుమార్ హైదరాబాద్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్పొరేషన్‌లో వెచ్చించాల్సిన నిధులను గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధికి కేటాయించారని తెలిపారు. మేయర్ ఆస్తులపైనా విచారణ చేయాలని కోరారు.

జిల్లా జైలును సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

రాంనగర్, జనవరి 25: కరీంనగర్ జిల్లా జైలును శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ సందర్శించారు. జైలులో ఖైదీల యోగ క్షేమా